



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఎన్టీఆర్ కృష్ణా

ఆదివారం 28 డిసెంబర్ 2025






## బబ్బూరి గ్రౌండ్స్ వద్ద ఎగ్జిబిషన్

# కూల్చివేతకు రంగం సిద్ధం

- జనవరి 8 నుంచి 10 వరకు ఆవకాయ్ అమరావతి నిర్వహణ
- సీఎం రాక దృష్ట్యా ఎగ్జిబిషన్‌లో నమూనాలను తొలగించాలని కలెక్టర్ ఆదేశాలు
- రంగంలోకి దిగిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది
- అడ్డుపడిన నిర్వాహకులు..అన్ని అనుమతులు ఉన్నా కూల్చివేస్తుండడంపై మండిపాటు
- ప్రైవేట్ స్థలంలో ఎగ్జిబిషన్ నిర్వహిస్తుంటే అభ్యంతరమేంటి?
- ఎగ్జిబిషన్ కోసం కోట్లు పెట్టుబడి పెట్టామంటున్న నిర్వాహకులు
- కలెక్టర్ ఆదేశాలతో అధికారులు కూల్చివేస్తే 300 కుటుంబాలు రోడ్డునపడతాయంటూ మొర

విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : భవానీపురంలోని బబ్బూరి గ్రౌండ్స్ లో ఎగ్జిబిషన్ తొలగింపు వివాదాస్పదంగా మారింది. జనవరి 8 నుంచి మూడు రోజుల పాటు పున్నమిఘాట్‌లో ఆవకాయ్ అమరావతి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మిగతా 2లో...



# క్రీడా కేంద్రంగా బందరును మారుస్తాం

- జాతీయ స్థాయి క్రీడలను మచిలీపట్నంలో నిర్వహించేలా సదుపాయాలు కల్పిస్తాం..
- బందరు ఓల్డ్ క్రికెటర్స్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ 2025
- ప్రారంభోత్సవంలో మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం మేజర్ న్యూస్ : కృష్ణా జిల్లాను క్రీడలకు కేంద్రంగా మార్చేందుకు కృషి చేస్తానని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నేషనల్ కాలేజీ మైదానంలో బందరు ఓల్డ్ క్రికెటర్స్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ 2025ను ప్రారంభించారు. గత 13 సంవత్సరాలుగా టోర్నీ నిర్వహించడం అభినందనీయం. మసులా బీచ్ ఫెస్టివల్లో నేషనల్ బీచ్ వాలీ బాల్ పోటీల్లో దేశ విదేశాల నుండి క్రీడాకారులు వచ్చారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కృష్ణ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రౌండ్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. అంబటి రాయుడు ఆధ్వర్యంలో ఏపీలో ఒక క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేయబోతున్నాం. మచిలీపట్నంలో క్రికెట్ అభివృద్ధికి ప్రత్యేకమైన కమిటీ ఏర్పాటు చేస్తాం. స్థానికంగా పిల్లలకు సరైన గ్రౌండ్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వీలైనంత త్వరగా మచిలీపట్నం క్రికెట్ అసోసియేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది అన్నారు. జాతీయ స్థాయిలో క్రికెటర్లు వచ్చేలా బందరులో సదుపాయాలు కల్పిస్తామన్నారు. మసులా స్పోర్ట్స్ కౌన్సిల్ ఏర్పాటు చేసి క్రీడలను ప్రోత్సహిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, ఏఎంసి చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్, కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి, గోపు సత్యనర,లంకె నారాయణ ప్రసాద్, లోగిశెట్టి స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# ఈ పార్క్ ప్రజలది..

- శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత కూడా స్థానికులదే..
- పార్కుల చుట్టూరు ఫెన్సింగ్ ఏర్పాటు
- నిరంతరం సీసీ కెమెరాలు ద్వారా పర్యవేక్షిస్తూ అల్లరి మూకలను నియంత్రిస్తాం..
- శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు

2

## నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే

# ప్రజా దర్బార్ లక్ష్యం

శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా



పామర్రు మేజర్ న్యూస్ : ప్రగతి పథంలో మన పామర్రు కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ప్రజా దర్బార్ నిర్వహించారు. గ్రామ సచివాలయం -1 వద్ద ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఈ కార్యక్రమాన్ని మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)



### బబ్బూరి గ్రౌండ్స్ వద్ద ఎగ్జిబిషన్

# కూల్చివేతకు రంగం సిద్ధం

అయితే సిఎం రాక దృష్ట్యా చుట్టుప్రక్కల అన్ని ఖాళీ చేపిస్తున్నారు. అందులో భాగంగా పున్నమిలో ఎగ్జిబిషన్‌ను నిలిపివేశారు. దాంతో పాటు బబ్బూరి గ్రౌండ్స్‌లోని ప్రైవేట్ స్థలంలో మరో ఎగ్జిబిషన్ ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్న తరుణంలో కలెక్టర్ ఆదేశాలంటూ కూల్చివేసేందుకు రంగం సిద్ధం చేయడంతో నిర్వాహకులు తలలు పట్టుకుంటున్నారు. సాధారణంగా ప్రైవేట్ స్థలంలో ఏమైనా కూల్చాలన్నా ముందస్తుంగా నోటీసులు ఇవ్వాలి కాని అలా ఏమీ లేకుండా నేరుగా కూల్చివేస్తున్నామంటూ టౌన్ ప్లానింగ్ అధికారులు మందీ మార్బలంతో రావడంతో బబ్బూరి గ్రౌండ్స్ వద్ద స్వల్ప ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. కలెక్టర్ ఆదేశాలు తాము ఏమీ చేయలేమని అధికారులు చెబుతుండడంతో మరి అన్ని శాఖలు ఏ విధంగా అనుమతులు ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు నిర్వాహకులు. అనంతరం ఎగ్జిబిషన్ నిర్వాహకులు మాట్లాడుతూ... కోట్లాది రూపాయలు వెచ్చించి ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నామని, ఇప్పటికే అంతా సిద్ధమైందని, జనవరి 5 వ తేదీన ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్న తరుణంలో ఒక్కసారిగా కూల్చివేస్తున్నామని అధికారులు రావడం సరైంది కాదన్నారు. తాము ఎగ్జిబిషన్ కోసం మునిసిపల్ టౌన్ ప్లానింగ్, శానిటేషన్ , ఫైర్ అదేవిధంగా ట్రాఫిక్, లాండ్ ఆర్డర్ పోలీస్, పలు శాఖల నుండి వారు ఎగ్జిబిషన్ నిర్వహించుకోవడానికి కావలసిన అన్ని అనుమతులు తెచ్చుకున్నామని, దాదాపుగా 60 రోజుల నుండి రోజుకి 100 మంది చేత 50 రోజుల నుంచి వారి యొక్క నమూనాలు కూడా ఎగ్జిబిషన్లో నిర్వహించడం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ కూడా వేరొక కార్యక్రమం పక్కన ఉందని తమను రోడ్డు పాలు చేయడం సమం జసం కాదన్నారు. ముఖ్యమంత్రి ప్రోగ్రామ్ వస్తే ఆ మూడు రోజులు ఎగ్బిబి షన్ నడపమని, అవసరమైతే మా పార్కింగ్ ప్రదేశం కూడా ఇస్తామని చెప్పామని, అయినా కూడా వినకుండా కూల్చివేసేందుకు వస్తున్నారని, ఎగ్జిబిషన్ కూల్చివేస్తే మాత్రం తమకు మరణమే శరణ్యమన్నారు. కలెక్టర్ ఇప్పటికైనా ఎగ్జిబిషన్ కూల్చివేయకుండా ఆపాలని కోరారు.

## నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం



ఆయన నిర్వహించారు. నియోజవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా కుమార్ రాజా పేర్కొన్నారు. ప్రజల నుండి నేరుగా అభ్యర్థనలు స్వీకరించి పారదర్శకంగా పరిష్కారం కల్పించడమే లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రజలు ఇచ్చిన అత్యధిక మెజార్టీని గౌరవంగా స్వీకరించి, ఆ విశ్వాసాన్ని తగినట్లుగా బాధ్యతాయుత పరిపాలన అందించడమే తన ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో మొత్తం 39 సమస్యలు నమోదు కాగా, వాటిలో 8 సమస్యలకు అక్కడికక్కడే తక్షణ పరిష్కారాలు అందించారు. మిగతా ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు ప్రారంభించినట్టు తెలిపారు. ఈ ప్రజా దర్బార్ లో ప్రధానంగా పామర్రు గ్రామానికి సంబంధించిన సమస్యలు ఎక్కువగా వచ్చాయి. దీంట్లో ఇంటి స్థలాలు, వీధి దీపాలు వెలగకపోవడం, సీసీ రోడ్ల నిర్మాణం వంటి సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రాలను అందించారు. ఈ సందర్భంగా పెదపారుపూడి మండలం జమీదింటకుర్రు గ్రామానికి చెందిన జింజేటి వీరభద్రరావుకు ఎలక్ట్రికల్ ట్రై సైకిల్, తోట్లవల్లూరు గ్రామానికి చెందిన కొడాలి కుమారి కుమార్తెకి చదువు నిమిత్తం 4వేల రూపాయల చెక్కును పి4 ద్వారా కుమార్ రాజా అందజేశారు. పామర్రు నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు, తహసిల్దార్ జి. రవికాంత్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎ.రాము, పంచాయతీరాజ్ ఎఇ బి. రామారావు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండపాక శంకర్ బాబు, పార్టీ నాయకులు చాట్ల రమేష్, మంతెన రామాంజనేయులు, వీరంకి వెంకటేశ్వరరావు, కేదరాశిపల్లి శ్రీనివాసరావు, నూకారపు వీరాంజనేయులు, పలువురు అధికారులు, సివిఏపి బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ పార్క్ ప్రజలది..

**శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత కూడా స్థానికులదే..**

**పార్కుల చుట్టూరు ఫెన్సింగ్ ఏర్పాటు**

**నిరంతరం సీసీ కెమెరాలు ద్వారా పర్యవేక్షిస్తూ అల్లరి మూకలను నియంత్రిస్తాం..**

**శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు**



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఈ పార్క్ ప్రజలది దీన్ని శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత కూడా స్థానికులదే అని ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం ఉదయం సెంట్రల్ నియోజకవర్గంలోని 62వ డివిజన్ ఎల్‌డిఎస్ నగర్ వికలాంగుల హాస్టల్ వద్ద, 33 వ డివిజన్ ముత్యాలంపాడు, అల్లూరి సీతారామరాజు పార్క్ వద్ద ఏలూరు గట్టుమీద అభివృద్ధి చేసిన పార్క్‌ను బొండా ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ సెంట్రల్ నియోజకవర్గంలోని 21 డివిజన్లలో ఉన్న ఓపెన్ ప్లేసులు, పార్కులను పూర్తిగా ఆధునీకరించి ప్రజల వినియోగంలోకి తీసుకువస్తున్నామని, ఎంత ఖర్చైనా స్థానిక మహిళలు, సీనియర్ సిటిజన్లు, పిల్లలు సహా అందరికీ ఉపయోగపడే విధంగా పార్కులను అభివృద్ధి చేయడమే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. 62వ డివిజన్, ఎల్బీఎస్ నగర్‌లోని విజయవాడ నగరపాలక సంస్థ 43 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఉద్యానవనం అభివృద్ధి చేశారని, ముత్యాలంపాడు ఏలూరు కాలువ గట్టు వద్ద 15 వ సాధారణ నిధులతో ఒక కోటి రూపాయల వ్యయంతో ప్రజల కోసం ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు పార్కులను అభివృద్ధి చేశారని అన్నారు. గతంలో చెత్త, దుర్వాసనతో నిండి ఉపయోగం లేకుండా ఉండేదని, ఎన్నికల సమయంలో స్థానికులు ఈ పార్కును అభివృద్ధి చేయాలని తనను కోరారని, ఆ రోజు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఈ పార్కులను పూర్తిగా ఆధునీకరించామని అన్నారు. ఈ పార్క్ అభివృద్ధితో పిల్లలు రోడ్లపై ఆడకుండా సురక్షితమైన ప్లే ఏరియాలో ఆడుకునే అవకాశం కల్పించామని, మహిళలు, యువత కోసం ఆధునిక జిమ్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటు చేశామని, అలాగే సీనియర్ సిటిజన్లు నడక చేయడానికి అనుకూలంగా సాండ్ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసారని అన్నారు. ఈ పార్క్‌ను కేవలం నిర్మించి వదిలేయకుండా, నిరంతర నిర్వహణ కోసం స్థానికులతో కలిసి కమిటీలను ఏర్పాటు చేస్తామని, ఫుల్‌టైమ్ స్థానిక వాచ్‌మన్‌ను నియమించి పార్క్ ఎలాంటి నష్టం చెందకుండా అన్ని చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు, అవసరమైన చోట ఫెన్సింగ్ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ పార్క్ లో ప్రజలు చెత్త వేయరాదని, సీసీటీవీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ ఉంటుందని, తడి చెత్త, పొడి చెత్త సేకరణకు ఇప్పటికే సిబ్బంది రోజూ ఇంటి వద్దకే వస్తున్నారని, అయినా పార్కుల్లో చెత్త వేయడం సరికాదని ప్రజలను కోరారు. ఈ పార్కులో స్థానిక కమిటీతో సమావేశం నిర్వహించి, ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తామని, ప్రజల ఆరోగ్యం పరిరక్షణ, ఆనందకరమైన జీవన విధానం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ఎల్బీఎస్ నగర్ పార్కును అందరూ ఆహ్లాదకర వాతావరణంలో సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు అలంపూరు విజయలక్ష్మి, శర్వాణి మూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పార్క్స్) ప్రభాకర్, డిప్యూటీ డైరెక్టర్ (హార్టికల్చర్) చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## శేరినరసన్నాపాలెంలో సందడిగా మాజీ ఐఎఎస్ ఏవీఎస్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 27, మేజర్ న్యూస్ :** బాపులపాడు మండలం శేరినరసన్నాపాలెం గ్రామంలోని ముందడుగు నెం.1 కాలనీలో మాజీ ఐఎఎస్ అధికారి, కృష్ణా జిల్లాకు మాజీ కలెక్టర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఎన్నికల కమిషనర్ ఏవీఎస్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను కాలనీవాసులు ఘనంగా నిర్వహించారు. మట్టా వర సాయిప్రసాద్, కైల్ సంజీవరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కాకినాడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ బాబు పాల్గొని మాట్లాడారు. అయన మాట్లాడుతూ, "ఈ కాలనీలో అభివృద్ధి దిశగా సాగేందుకు ఏవీఎస్ రెడ్డి దాతృత్వం, సేవాభావం కీలక భూమిక వహించింది. ఇక్కడ కాలనీ ఏర్పాటు చేసి ప్రజలకు అభివృద్ధి మార్గాలను చూపించారు. అందుకు గ్రామస్తులంతా ఆయనకు ఋణపడి ఉన్నారు," అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మంగళపాటి ఐజయ్య, కుంపటి వెంకటేశ్వరరావు, దావులూరి సత్యనారాయణ, కటికల



రాజు, శికకొల్లు సుభాస్ చంద్ర బోస్, కనకవల్లి జయరాజ్, మేడూరి కిషోర్ కుమార్, కాట్రూ శ్రీనివాసరావు, శికాకొల్లు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర క్రైమ్ రివ్యూ సమావేశం నేరాల నివారణపై సమగ్ర సమీక్ష



**విజయవాడ, మేజర్ న్యూస్ :** తాడేపల్లిలో రాష్ట్ర స్థాయి క్రైమ్ రివ్యూ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రస్తుత ఏడాదిలో నమోదైన నేరా లు, వాటిపై విధించిన శిక్షలు, కేసుల పురోగతిపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. నేరాల నియంత్రణ, కేసుల త్వరిత పరిష్కారం దిశగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. సైబర్ క్రైమ్, క్రిప్టో కరెన్సీ దుర్వినియోగం, బ్లాక్ చైన్ టెక్నాలజీ, డీప్ ఫేక్ టెక్నాలజీ వంటి ఆధునిక సవాళ్లను ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన నివారణ చర్యలపై మంత్రి అనిత అధికారులతో చర్చించారు. సమావేశంలో భాగంగా నేర పరిశోధనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 12 మంది అధికారులను సన్మానించారు. వారి సేవలను ప్రశంసిస్తూ, ఇతరులకు ప్రేరణగా నిలవాలని సూచించారు. నూతన సంవత్సరంలో కేసుల పరిష్కారానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తృతంగా వినియోగించి, నిందితులకు త్వరగా శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి అనిత ఆదేశించారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులు, నిపుణులైన ప్రొఫెసర్లు పాల్గొని తమ సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు. రాష్ట్రంలో నేరాల నియంత్రణకు సమన్వయంతో కూడిన కార్యాచరణ అవసరమని స్పష్టం చేశారు. సిఐడి డిజి డాక్టర్ రవిశంకర్, లీగల్ అడ్వైజర్ లక్ష్మణరావు, పదిమంది సిఐడి ఎస్పీలు పాల్గొన్నారు.



# మండల పరిషత్ అధికారుల విధులు నిర్లక్ష్యంపై కలెక్టర్ విచారణ

## జావీద్ పిర్యాదు పై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విచారణకు ఆదేశం

**జగ్గయ్యపేట డిసెంబర్ 27 మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట మండల పరిషత్ కార్యాలయ అధికారుల విధుల పట్ల నిర్లక్ష్యం అధికారా దుర్వినియోగం బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్నారని పట్టణానికి చెందిన మహమ్మద్ జావిద్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే. పవన్ కళ్యాణ్‌కు ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన పవన్ కళ్యాణ్ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ను విచారణకు ఆదేశించారు అని ఆయన తెలిపారు. మండల పరిషత్తు కార్యాలయ అధికారులు, ఉద్యోగులు పి జి ఆర్ ఎస్ పై వచ్చే ఫిర్యాదులను సక్రమంగా విచారించకుండా స్వార్ధంతో వ్యవహరిస్తున్నారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు జగ్గయ్యపేట సామాజిక కార్యకర్త మహమ్మద్ జావిద్ అహ్మద్ ఫిర్యాదు చేశారు. ఆయన మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిషత్ కార్యాలయంతో పాటు వారి పరిధిలో ఉన్న గ్రామపంచాయతీలకు సంబంధించి ప్రభుత్వం ద్వారా వచ్చే పీజీఆర్ఎస్ ఫిర్యాదులను అధికారులు సకాలంలో విచారణ చేపట్టడం లేదని మొక్కుబడిగా విచారణ నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఫిర్యాదులపై ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే ఫిర్యాదులను క్లోజ్ చేయడం జరుగుతుందని ఈ విధంగా ఎంపీడీవో, వారి సిబ్బంది పని చేయకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మండల పరిషత్ అధికారులు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వారి ఇష్టానుసారంగా ఫిర్యాదులను ముగిస్తూ చేతులు దులుపుకుంటున్నారని ఆయన తెలిపారు. ఉదాహరణకు ఆయన పీజీఆర్ఎస్ లో ఎన్టీఆర్202511158 పై ప్రభుత్వ కార్యక్రమం స్వర్ణాంధ్ర 2047 పథకంలో మండల పరిషత్తు వారు ఏర్పాటు చేసిన అధికారుల బృందంలో ఉద్యోగులు విధులకు హాజరు కాకుండా సొంత పనులకే పరిమితమై ప్రభుత్వ జీతాలను పొందుతున్నారనే విషయంపై వీఆర్వో ఆర్.శ్రీనివాసరావు ఈ సంవత్సరం ఆగస్టు నెలలో మండల రెవెన్యూ జగ్గయ్యపేట వారి నుండి రిలీవ్ అయి మండల పరిషత్తు వారి స్వర్ణాంధ్ర టీం లో హాజరై విధులు నిర్వహించక పోయిన ప్రభుత్వం నుండి జీతాలను చెల్లించడం జరిగిందని తెలిపారు నా ఫిర్యాదు పై ముగించే సమయంలో నాతో ఎంపీడీవో మాట్లాడుతూ విఆర్వో శ్రీనివాసరావు తమ కార్యాలయానికి సంబంధం లేదని వారు రెవిన్యూ కార్యాలయానికి మాత్రమే సంబంధం కలిగిన వారిని తెలియజేసినారు. కనీసం వారు విచారణ నిర్వహించకుండా నిబంధనలకు విరుద్ధంగా విధులకు డుమ్మా కొట్టిన విఆర్వో శ్రీనివాసరావు తో కుమ్మక్కై వారు స్వర్ణాంధ్ర కోసం పనిచేసిన విధులను పరిశీలన చేయకుండానే ఏకపక్షంగా నిబంధనలకు విరుద్ధంగా పి జి ఆర్ ఎస్ ను ముగించారని తెలిపారు. ఈ కార్యాలయ పరిధిలో మరో ఫిజీ ఆర్ ఎస్ లో తిరుమలగిరి గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులను కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి కుటుంబం స్వాహా చేసిన విషయాన్ని పోలీస్ శాఖకు ఫిర్యాదు చేసిన మీదట వారు మండల పరిషత్తు కార్యాలయం వారి నివేదికను కోరి రెండు మాసాలు గడుస్తున్నా నేటికీ పోలీసులకు పంపకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. అలాగే చిలకల్లు గ్రామపంచాయతీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా ఇంటి నిర్మాణం లేని కొలతలతో పన్ను విధించడంపై వచ్చిన ఫిర్యాదును కూడా నిర్లక్ష్యంగా అధికారులు ముగించడం జరిగింది. ఈ విధంగా జగ్గయ్యపేట మండల పరిషత్ కార్యాలయ అధికారులు సిబ్బంది స్వర్ణాంధ్ర టీంలో ఉన్న వీఆర్వో శ్రీనివాసరావు తో సహా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కార్యాలయానికి ఫిర్యాదు చేయగా వారు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్లు విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా పి జి ఆర్ ఎస్ ద్వారా ఆదేశించినారని జావిద్ అహ్మద్ తెలిపారు.

## కంపా శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించిన జంపాల సీతారామయ్య



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం నియోజవర్గం కొండపల్లి మున్సిపాలిటీ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు బూత్ కన్వీనర్ కంపా శ్రీనివాసరావు ఇటీవల యాక్సిడెంట్ కు గురైన విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య కంపా శ్రీనివాసరావు పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తెలుగుదేశం కుటుంబ సభ్యులందరికీ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అధైర్య పడద్దని మీ కుటుంబానికి నేను అండగా ఉంటాను అంటూ భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో కరిమికొండ బాలాజీ దొడ్డాకుల వెంకటేశ్వరరావు మేడ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



**గన్నవరం, డిసెంబర్ 27, మేజర్ న్యూస్ :** విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేయబడును. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యా హ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు,. ముస్తాబాద్, సావారిగూడెం, పురుషోత్తపట్నం, కొండపావులూరు, గోపారగూడెం, కట్టుబడిపాలెం, ముదిరాజ్ పాలెం గ్రామాలలో సరఫరా నిలిపి వేయబడును కావున గృహ వినియోదారులు, వ్యవసాయ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు, పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు. వ్యవసాయ కరెంటు ఉదయం 5 గంటల నుంచి 9 వరకు తదుపరి మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుంది గమనించగలరు.



## బీచ్‌లో పడి ఓ వ్యక్తి మృతి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం మంగినపూడి బీచ్‌కు చొక్కా శివ (35) అనే వ్యక్తి గురువారం రాత్రి వేటకు సముద్రంలో పడి మృతి మృతి చెంది ఉంటాడని కుటుంబ సభ్యుల తెలిపారు. మృతుడుకు ఫిట్స్ వ్యాధి ఉందని స్థానికులు అన్నారు. మృతుడిది స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా ఉప్పాడ ప్రాంతమని, గత కొంతకాలంగా మంగినపూడి బీచ్ లో అద్దెకు ఉంటూ చేపలు వేటకు వెళ్తున్నాడని తెలిపారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసి రూరల్ పోలీసులు విచారిస్తున్నారు.

## పరామర్శించి సానుభూతి తెలిపిన మాజీ ఎమ్మెల్యే కైలే



**తోటవల్లూరు మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన తోట్లవల్లూరు గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతా రాజా తల్లి అనారోగ్య కారణంతో స్వర్గస్తులు కాగా పామర్రు మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ శనివారం ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే తోటవల్లూరు గ్రామంలో తాడికొండ కృష్ణారావు సతీమణి తాడికొండ పద్మావతి అనారోగ్యం కారణంతో మృతి చెందగా ఆమె పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మండల పరిధిలోని చాగంటిపాడు గ్రామంలో కొల్లిపర వెంకట సుబ్బారావు అనారోగ్యంతో మృతి చెందగా ఆయన పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సుబ్బారావు కుటుంబ సభ్యులకు అనిల్ కుమార్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి సభ్యులు జొన్నల రామ్మోహన్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్..

## భారతదేశపు తొలి రోబోటిక్ టెలీ సర్జరీ మారథాన్‌కు ఆతిథ్యం



**విజయవాడ, డిసెంబర్ 27, మేజర్ న్యూస్ :** భారతదేశపు తొలి స్వదేశీ శస్త్రచికిత్స రోబోటిక్ వ్యవస్థ ఎస్ఎస్ఐఐ మంత్రా అభివృద్ధి చేసిన ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ ఇన్క్ 100 రోబోటిక్ టెలీ-సర్జరీలను విజయవంతంగా పూర్తి చేసినట్లు ప్రకటించింది. ఈ మైలురాయి సాంకేతికత ఆధారిత ఆరోగ్య సేవల అభివృద్ధిలో ఒక కీలక అడుగుగా నిలిచింది. స్వదేశీ నవోద్యమాల ద్వారా అధునాతన శస్త్రచికిత్స నైపుణ్యాలను దూర ప్రాంతాలకు కూడా విశ్వసనీయంగా అందించవచ్చని నిరూపిస్తోంది. ఈ సందర్భంగా ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ భారతదేశపు తొలి రోబోటిక్ టెలీ-సర్జరీ మారథాన్ను నిర్వహించింది. ఇందులో ఒకే రోజులో 20కు పైగా టెలీ-ఎనేబుల్డ్ రోబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం ఎస్-ఎస్ఐఐ మంత్రా ప్లాట్‌ఫామ్‌కు సంబంధించిన వాస్తవిక క్లినికల్ ధృవీకరణగా నిలిచింది. వివిధ శస్త్రచికిత్స విభాగాల్లో దాని కచ్చితత్వం, భద్రత విస్తరణ సామర్థ్యాన్ని (స్కేలబిలిటీ) ప్రదర్శించింది. మహానగరాలకతీతంగా నిపుణుల ఆధారిత చికిత్సలను విస్తరించడంలో రోబోటిక్ టెలీ-సర్జరీ పెరుగుతున్న పాత్రను కూడా హైలైట్ చేసింది. 1.4 బిలియన్ జనాభా కలిగిన దేశంలో, అధునాతన శస్త్రచికిత్స సేవలకు ప్రాప్యత ఇంకా అసమానంగా ఉన్న పరిస్థితుల్లో, టెలీ-సర్జరీకి ఉన్న పరివర్తనాత్మక సామర్థ్యాన్ని ఈ సాధన స్పష్టంగా చూపిస్తోంది. దూరం నుంచే శస్త్రచికిత్సలు నిర్వహించే అవకాశం ద్వారా ఎస్-ఎస్ఐఐ మంత్రా కీలక ఆరోగ్య లోటులను తగ్గించి, భౌగోళిక అసమానతలను తొలగించి, మరింత సమగ్రంగా, బలమైన ఆరోగ్య వ్యవస్థ నిర్మాణానికి తోడ్పడుతోంది. ఇదే సమయంలో, వైద్య సాంకేతికత, శస్త్రచికిత్స నవోద్యమాల్లో భారత్ యొక్క గ్లోబల్ నాయకత్వ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తోంది. డాక్టర్ సుధీర్ శ్రీవాస్తవ, స్థాపకుడు, చైర్మన్, సీఈఓ, ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ ఇన్క్., మాట్లాడుతూ,ఎస్ఎస్ఐఐ మంత్రాతో 100 టెలీ-సర్జరీలను పూర్తి చేయడం భారతీయ మెడ్‌టెక్ నవోద్యమానికి ఒక నిర్ణాయక ఘట్టం. ఈ రోబోటిక్ టెలీ-సర్జరీ మారథాన్ పెద్ద స్థాయిలో ఖచ్చితత్వం, విశ్వసనీయతకు సంబంధించిన వాస్తవ క్లినికల్ ప్రదర్శన. ఆధునిక శస్త్రచికిత్స సేవలు భౌగోళిక పరిమితులకు పరిమితం కాకుండా, భారత్‌లో అభివృద్ధి చేసిన ప్రపంచస్థాయి నైపుణ్యం సురక్షితమైన, విశ్వసనీయమైన సాంకేతికత ద్వారా ప్రతి రోగికి చేరాలన్నదే మా లక్ష్యం.”

ఈ రోబోటిక్ టెలీ-సర్జరీ మారథాన్‌లో వివిధ విభాగాలకు చెందిన ప్రముఖ శస్త్రచికిత్స నిపుణులు పాల్గొన్నారు. డాక్టర్ సుధీర్ రావల్, మెడికల్ డైరెక్టర్, చీఫ్ యూరో జెనిటో ఆంకాలజీ, రాజీవ్ గాంధీ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ అండ్ రీసెర్చ్ సెంటర్, మాట్లాడుతూ,ఎస్ఎస్ఐఐ మంత్రా ద్వారా రోబోటిక్ టెలీ-సర్జరీ, ప్రత్యేక శస్త్రచికిత్స నైపుణ్యం అందుబాటులో లేని రోగులకు కూడా ఖచ్చితమైన, సమయోచిత క్యాన్సర్ చికిత్సను సాధ్యమవుతుంది. ఈ మైలురాయి పెద్ద స్థాయిలో ఆంకాలజీ సేవల అందజేత విధానంలో ఒక సార్థకమైన మార్పును సూచిస్తోంది.”డా. మోహిత్ భండారి, ప్రెసిడెంట్, ఐఆర్సీఏడి ఇండియా, డైరెక్టర్ బ్యారియాట్రిక్ సర్జరీ, మోహక్ బ్యారియాట్రిక్స్ అండ్ రోబోటిక్స్, మాట్లాడుతూ ఈ సాధన టెలీ-సర్జరీని భవిష్యత్ ఆలోచనగా కాకుండా, ఒక ఆచరణయోగ్యమైన, విస్తరణ సాధ్యమైన పరిష్కారంగా స్థాపిస్తోంది. క్లినికల్ ఫలితాల్లో ఎలాంటి రాజీ లేకుండా సంక్లిష్ట శస్త్రచికిత్సలను వికేంద్రీకరించవచ్చని ఇది నిరూపిస్తోంది. డాక్టర్ చంద్రమోహన్ వడ్డీ, మేనేజింగ్ డైరెక్టర్, హెడ్ యూరాలజీ, ప్రీతి యూరాలజీ అండ్ కిడ్నీ హాస్పిటల్స్, హైదరాబాద్, మాట్లాడుతూ, టెలీ-సర్జరీ సమయంలో ఎస్ఎస్ఐఐ మంత్రా వ్యవస్థ యొక్క నిరంతర పనితీరు, వేగవంతమైన స్పందన శస్త్రచికిత్స నిపుణుల ఆత్మవిశ్వాసాన్ని పెంచి, క్లిష్టమైన యూరాలజీ శస్త్రచికిత్సల పరిధిని విస్తరించడంలో సహాయపడుతోంది. డాక్టర్ లలిత్ మాలిక్, కన్సల్టెంట్ కార్డియోథోరాసిక్ అండ్ వాస్క్యులర్ సర్జన్, మణిపాల్ హాస్పిటల్, మాట్లాడుతూ హృదయ శస్త్రచికిత్స వంటి అత్యంత ఖచ్చితత్వం అవసరమైన విభాగాల్లో సంపూర్ణ విశ్వసనీయత తప్పనిసరి. ఎస్ఎస్ఐఐ మంత్రా ప్రదర్శించిన పనితీరు, అధునాతన దూరస్థ కార్డియాక్ కేర్‌కు దాని బలాన్ని, పెరుగుతున్న ప్రాసంగికతను చూపిస్తోంది. డాక్టర్ మగన్ మెహ్రోత్రా, సీనియర్ బ్యారియాట్రిక్, రోబోటిక్ సర్జన్, ఏపెక్స్ హాస్పిటల్, మొరాదాబాద్, మాట్లాడుతూ ఈ రోబోటిక్ టెలీ-సర్జరీ మారథాన్ స్వదేశీ సాంకేతికత చిన్న పట్టణాలు, వెనుకబడిన ప్రాంతాల్లోని రోగులకు అధునాతన శస్త్రచికిత్స సేవలను మరింత చేరువ చేయగలదని చూపిస్తోంది. దీని ద్వారా ఆరోగ్య సేవలు కేవలం అందుబాటులోనే కాకుండా, ఖర్చు పరంగా కూడా అందుబాటులోకి వస్తాయి. 100 టెలీ-సర్జరీలను విజయవంతంగా పూర్తి చేసి, భారతదేశపు తొలి రోబోటిక్ టెలీ-సర్జరీ మారథాన్‌ను సఫలీకృతం చేయడం ద్వారా, ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్ ఇన్క్. నిరంతరం ఎస్ఎస్ఐఐ మంత్రా ప్లాట్‌ఫామ్ యొక్క క్లినికల్ పరిపక్వత, విస్తరణ సామర్థ్యాన్ని నిరూపిస్తోంది. ఈ మైలురాయి సురక్షితమైన, అధిక నాణ్యత గల శస్త్రచికిత్స సేవల ప్రాప్యతను విస్తరించాలన్న సంస్థ యొక్క దీర్ఘకాలిక నిబద్ధతను ప్రతిబింబిస్తూ, సాంకేతికత ఆధారిత, దూరస్థ ఆరోగ్య సేవల గ్లోబల్ మార్పులో భారత్‌ను అగ్రగామిగా నిలబెడుతోంది.



## త్రిముఖ సినీ చిత్ర యూనిట్ మచిలీపట్నంలో సందడి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** త్రిముఖ సినీ చిత్ర యూనిట్ మచిలీపట్నంలో వరం సెంట్రల్ మాల్‌లో శనివారం సందడి చేశారు. జనవరి 2 న చిత్రం రిలీజ్ సందర్భంగా రాష్ట్రమంతా త్రిముక చిత్రం ప్రమోషన్ చేస్తున్నామని చిత్ర యూనిట్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిత్రం యూనిట్ మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హీరో యోగేష్ మాట్లాడుతూ బందరు తన స్వగ్రామం అని అన్నారు. సస్పెన్స్ థ్రిల్లర్ కథాంశంగా కొనసాగుతున్న చిత్రం అన్ని అంశాలు తో ప్రేక్షకుల ముందుకు వస్తుందన్నారు. సన్నీ లియోన్,షకలక శంకర్, జెమిని సురేష్ సినీ ప్రముఖులు ఈ చిత్రంలో నటించారన్నారు. 5 భాషలలో ఈ సినిమా రిలీజ్‌కు సిద్దంగా ఉందన్నారు. ప్రేక్షకులు త్రిముఖ సినిమాను ఆదరించాలని కోరారు. దేబ్బూ సినిమాతో మచిలీపట్నంకు యోగేష్ ప్రేక్షకులను అలరించనున్నారు.

## రేషన్ పంపిణీలో పారదర్శకతకు శికాల కార్యక్రమం

### ఇన్స్పెక్టర్ రామకృష్ణ రాజు



**హనుమాన్ జంక్షన్, డిసెంబర్ 27 (మేజర్ న్యూస్) :** బాపులపాడు మండల పరిధిలోని 49 రేషన్ షాప్ కాటాలకు ఈ ఏడాది వార్షిక శికాల కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రతి సంవత్సరం అమలు చేసే ఈ కార్యక్రమం లో భాగంగా ఈసారి బాపులపాడు మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద లీగల్ మెట్రోలజీ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రాజు కాటాలకు శికాలు వేశారు. ఈ కార్యక్రమం రేషన్ డీలర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మాతంగి కిషోర్ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమం అనంతరం ఇన్స్పెక్టర్ రామకృష్ణ రాజు డీలర్లకు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ, ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాతంగి కిషోర్ మాట్లాడుతూ, "ప్రతి సంవత్సరం జరిగే శికాల కార్యక్రమం డీలర్లలో బాధ్యత పెంచుతుందని తెలిపారు. అధికారుల సూచనలను అమలు చేస్తూ ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నామని" అన్నారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందించారు. రేషన్ పంపిణీలో నాణ్యత, నిబద్ధత, పారదర్శకతకు ఈ చర్యలు తోడ్పడతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డీలర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వీరభద్రరావు, గౌరవ అధ్యక్షుడు శేఖర్, అలాగే లీగల్ మెట్రోలజీ లైసెన్స్ హోల్డర్స్ శ్రీకాంత్, మహమ్మద్ అలీ, నరేంద్రనద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏపిపిఎస్ఎ మెగా మీట్‌లో ఎఎఎన్ఎమ్ & వివిఆర్ఎస్ఆర్ విద్యార్థుల ప్రతిభ




**గుడ్లవల్లేరు డిసెంబర్ 27 మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ డెమోక్రటిక్ మెగా గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ఇటీవల గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించినారు. ఈ ఆటల పోటీల్లో ఏఏఎన్ఎం అండ్ వివిఆర్ఎస్ఆర్ హైస్కూల్ గుడ్లవల్లేరు విద్యార్థిని, విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి ఎక్కువ స్థానాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచి పాఠశాలకు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ అందించినారు. ఈ ఆటల పోటీల్లో శిక్షణ ఇచ్చిన పి.ఈ.టి.లు పి భూపాల్ రెడ్డి, ఎస్ రాధాలను పాఠశాల యాజమాన్యం, స్కూల్ డైరెక్టర్ఎన్. శ్రీనివాస్ మూర్తి, ప్రిన్సిపాల్ ఎ. కుంజుమన్, స్పోర్ట్స్ ఇంచార్జ్ నాగార్జున, జి.జ్యోతి, రామారావు సువర్ణాని, వజ్రధరరావులు. ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు తొలి ప్రాధాన్యం

### బందరు నగరాన్ని శోభాయమానంగా తీర్చి దిద్దుతాం...

### బందరులో ప్రతి వీధిలో రోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేస్తాం...

### మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బందరు నగరానికి నూతన శోభను చేకూరుస్తానని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం మచిలీపట్నం నగరంలోని గిలకలదిండి 20వ డివిజన్లో వివిధ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో, ప్రతి వీధిలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. మచిలీపట్నం 20వ డివిజన్ గిలకలదిండిలో డ్రైనేజ్, మంచి నీటి పైపు లైన్, గ్రామీణ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. 2014-19 మధ్య కాలంలో కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టాం.. గిలకల దిండి ప్రాంత ప్రజలకు తాగు నీరు పంపిణీ చేయడం కోసం వాటర్ ట్యాంకు నిర్మిస్తే.. దాన్ని వినియోగించుకో లేదన్నారు. తాజాగా రూ.30లక్షల వ్యయం తో రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందన్నారు. నియోజకవర్గంలో డ్రైనేజ్ పనుల కోసం ఇప్పటికే రూ.12 కోట్లు ఖర్చు చేశాం. నగరంలో మురుగునీటి వ్యవస్థకు సంబంధించి అక్కడక్కడ వదిలేసిన కాలువలను అనుసంధానం చేయుటకు సీఎం రూ.13 కోట్లు మంజూరు చేశారన్నారు. అమృత్ 2.0 పథకం కింద మరో రూ.70 కోట్ల వ్యయంతో మరిన్ని అభివృద్ధి పనులు చేయబోతున్నామన్నారు. అవసరమైన అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేసి నియోజకవర్గానికి నూతన శోభ తీసుకొస్తామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మార్కెట్ యార్డు చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్, రాష్ట్ర ఆక్వా కల్చర్ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ లంకె నారాయణ ప్రసాద్, స్థానిక నాయకులు కొక్కిలిగడ్డ నాగ రమేష్, రమేష్, లోగిశెట్టి స్వామి, ఇలియాస్ పాషా, బచ్చుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా రుణాలను మహిళలు సద్వినియోగపరుచుకోవాలి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 47 డివిజన్ ప్రాంగణంలో శివగోపాల్ శ్రీశక్తి మహిళ పరస్పర సహకార 48 డ్వాక్రా గ్రూపు మహిళలతో సమావేశం. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ ఇంచార్జ్ డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపుల ద్వారా వచ్చే రుణాలను మహిళలు సద్వినియోగపరుచుకోవాలని మహిళల కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. మహిళలు డ్వాక్రా ద్వారా తీసుకునే రుణాలు చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా ఎదగాలని పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలంటే మహిళలు ఆర్థిక బలోపేతం కొరకు కూటమి ప్రభుత్వం సంవత్సరానికి 3 గ్యాస్ బండలు ఉచితం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతినెల పింఛన్ అందించడం తల్లికి వందనం ద్వారా కుటుంబాలకు కొంతమేర ఆర్థిక వెసులుబాటు కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి డివిజన్ ఇన్చార్జిలు ఆళ్ళ మాధవ, మహమ్మద్ షాహీనా, వడ్డి చిరంజీవి కుమార్, విస్సకోట దుర్గా ప్రసాద్, విస్సకోట శ్రీను, ఎడుంబాకుల వాసు, జోడు గుడుల చైర్మన్ దేవనూరి వీర బాబు,ఆర్పీ జయ,ఆర్పీ రమాదేవి,సిఐనాగమ్మ, జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు, వైస్ ప్రెసిడెంట్ సమీర్ డ్వాక్రా మహిళలు సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.







## అభివృద్ధి ఏ లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే వసంత

### కృతజ్ఞతలు తెలిపిన ఎంపిటీసీ సభ్యురాలు గొట్టిముక్కల, రాధా

**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో మా మూలపాడు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ మా ఊరిలో డబల్ రోడ్డు వేయించినందుకు ధన్యవాదాలు పార్టీ కాదు ముఖ్యం అభివృద్ధి లక్ష్యమంటూ పనిచేస్తున్న శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ నియోజకవర్గంలో మా గ్రామాన్ని గుర్తించి డబుల్ రోడ్డు వేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ప్రోద్బలంతో రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి మా మూలపాడు గ్రామాన్ని రాజధాని అమరావతికి ముఖ ద్వారాంగా మార్చిన శాసనసభ్యుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్‌కు మా మూలపాడు గ్రామ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా చంద్రబాబునాయుడుకి,మా మూలపాడు గ్రామాన్ని గ్రేటర్ విజయవాడ లో కలుపుతున్నందుకు మరొకసారి ఎంపీటీసీ, సభ్యురాలు గొట్టిముక్కల, రాధా కృతజ్ఞతలు తెలిపారు.

## బీజేపీ యన్.టి.ఆర్.జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులుగా కొల్లి నాగేశ్వరరావు



**జి.కొండూరు, మేజర్ న్యూస్ :** యన్.టి.ఆర్. జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులుగా కొల్లి నాగేశ్వరరావు నియమితులయ్యారు. కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి అభీష్టం మేరకు రాష్ట్ర అధ్యక్షులు పి.వి.యన్ మాధవ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ యన్.టి.ఆర్. జిల్లా కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన కొల్లి నాగేశ్వరరావు ఉపాధ్యాయులుగ ప్రధానోపాధ్యాయులుగ పదవీ విరమణ చేసిన నాగేశ్వరరావు అనేక విద్య సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి మంచి పేరు ప్రతిష్టలు గడించారు.కిసాన్ మోర్చ అధ్యక్షులుగ రైతు సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వారకడగ నిలుస్తానని జిల్లా కార్యవర్గాన్ని నియమించుకుని కార్యక్రమాలను రూపొందించుకుంటామని తెలిపారు పార్టీ అధ్యక్షులు, కార్యవర్గ సహకారంతో బీజేపీబలోపేతానికి శక్తివంచన లేకుండ కృషి చేస్తానని తెలియజేశారు.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రం పచ్చగా ఉంది



## ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్

**పెడన, మేజర్ న్యూస్ :** అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తూ, గ్రామాల అభ్యున్నతి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర గనులు మూగబర్ భవనలలో ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఏ మేరకు వంటిమిల్లి మండలం చోరంపూడి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రారంభాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి పాలనలో పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం చొరంపూడి గ్రామంలో 109.54 లక్షల నిధులతో సచివాలయం, రైతుసేవా కేంద్రం జజ రోడ్లు, వాటర్ పైపులైన్‌ను స్థానిక ఎమ్మెల్యే కాకతీయ కృష్ణ ప్రసాద్‌తో కలిసి ప్రారంభించామన్నారు. నీతికి నిజాయితీకి నిలువెత్తిన మనిషి ముందుచూపు ఉన్న మన రాష్టానికి దేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో అవసరం ఉందని చెబుతూ,ప్రతి నిత్యం ప్రజల బాగు కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి పనిచేస్తున్నారు అని తెలిపారు.అదేవిదంగా గ్రామాల అభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకరిస్తున్నరు ఇచ్చిన మాట ప్రకారంగా కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకోవడం జరిగింది అని పేర్కొన్నారు. విద్యాభివృద్దే సమాజ, రాష్ట్ర అభివృద్ధికి పునాది అని నమ్మి నారా లోకేష్ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారని మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు, పాఠశాలల అభివృద్ధి, కేజీబీవీల్లో నాణ్యమైన వసతి–ఆహారం అందించడం వంటి చర్యలు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## అగ్నిప్రమాద బాధితులకు జనసేన సహాయం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు రామానగరంలో అగ్నిప్రమాద బాధితులను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తనయుడు, యువనేత మండలి వెంకట్రామ్,జనసేన, బీజేపీ, టీడీపీ నేతలు పరామర్శించి సహాయం అందించారు. తోటవారి బజారులో నివసిస్తున్న వెలగం అనూరాధకు చెందిన పూరిల్లు అగ్నిప్రమాదంలో దగ్ధం కావటంతో తల్లీ, కుమార్తెలు కట్టుబట్టలతో మిగిలారు. బాధితులను పరామర్శించిన వెంకట్రామ్ గ్రామీణ యువజన వికాససమితి ద్వారా తనవంతు సహాయంగా దుప్పట్లు, దుస్తులను అందచేశారు. చల్లపల్లి మండల జనసేన మండల ప్రధాన కార్యదర్శి తోట మురళీకృష్ణ ఆధ్వర్యంలో జనసేన నేతలు సమీకరించిన రూ.10వేల ఆర్థికసహాయాన్ని, బీజేపీ మం డల అధ్యక్షుడు అడపా రవి వితరణతో 25 కిలోల బియ్యాన్ని వెంకట్రామ్ చేతులమీదుగా బాధితులకు అందించారు. న్యాయవాది తుటారం ప్రసాద్ మరో రూ.వెయ్యి సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, సొసైటీ చైర్మన్ బొందలపాటి వీరబాబు, నీటి సంఘం అధ్యక్షుడు నూకల నరేష్, నేతలు సూదాని నందగోపాల్, నల్లమోతు వీరయ్య, రావి రాజేశ్వరరావు, గోళ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా స్వర్గీయ మండలి శత జయంతి





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ డాక్టర్ వేములపల్లి సురేష్ ఆధ్వర్యంలో పేదలకు వస్త్ర దానం చేశారు. శనివారం స్థానిక వంతెన సెంటర్లోని కృష్ణారావు విగ్రహానికి ఐవీఎం ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్, ఎమ్మెల్యే తనయుడు మండలి వెంకట్రామ్, టీడీపీ చల్లపల్లి మండల ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, మోపిదేవి మండల టీడీపీ నాయకులు కొల్లి మురళీ, మోపిదేవి నీటి సంఘం అధ్యక్షులు వేములపల్లి పిచ్చేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దివిసీమ ఉప్పెన సమయంలో స్వర్గీయమండలి చేసిన సేవలు స్మరించుకుంటూ కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ వేములపల్లి సురేష్ మాట్లాడుతూ అభాగ్యుల సేవలోనే నిజమైన దైవసేవ దాగి ఉందని ఏసుక్రీస్తు బోధనల ప్రకారం దివిసీమ ఉప్పెన బాధితులైన వేలాది మంది అభాగ్యులకు అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో అనేక రోజుల పాటు ఆకలి తీర్చి, వారి గ్రామాలను పునర్నిర్మించి ఉప్పెన బాధితులకు కొత్త జీవితాన్ని అందించిన మహనీయుడు మండలి వెంకట కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐవీఎం అధ్యక్షులు డాక్టర్ వేములపల్లి సురేష్ రూ.ఇరవై వేలు వ్యయంతో 45మంది నిరుపేద ఎస్టీలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఐవీఎం నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించి డాక్టర్ వేములపల్లి నియువ నాయకుడు మండలి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గాంధీ క్షేత్రం కమిటీ కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, ఏం సి చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు చిట్టిబాబు రాయపూడి వేణుగోపాలరావు రాజనాల వీరబాబు లక్ష్మీనారాయణ పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కైలే



**పెదపారుపూడి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సోమవరప్పాడు గ్రామంలో శనివారం జరిగిన వూడిగ వారి పెళ్లి వేడుకలలో పామర్రు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవాలయ పరిసరాలు పరిశుభ్రం



**గుడ్లవల్లేరు డిసెంబర్ 27 మేజర్ న్యూస్ :** శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో దేవస్థానం చైర్మన్ ఈడే మోహన్ ఆదేశాల మేరకు దేవాలయంతో పాటుగా మెయిన్ రోడ్డులో శుభ్రం చేయించుట, గుడివాడ వైపు నుండి మచిలీపట్నం వైపు నుండి దూరం నుండి దేవాలయం కనబడుటలేదనే ఉద్దేశంతో దేవాలయ పరిసరాల షాపులు వారిని ఇళ్ళ వారిని దగ్గర పెట్టి వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చెట్ల కొమ్మలను నరికించడం జరిగినదని ఈఓ ఆకుల కొండలరావు తెలిపారు. మచిలీపట్నం వైపు గాని గుడివాడ వైపు గాని వచ్చేవారికి ఇక నుండి దూరం నుండి దేవస్థానం కనబడుతుందని తెలిపారు.

## కోడూరు అయ్యప్ప స్వామికి లక్ష నాణేలతో అభిషేకం



**కోడూరు మేజర్ న్యూస్ :** అయ్యప్ప స్వామి దేవాలయంలో 21వ మండల మహా పడిపూజ మహోత్సవలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం అయ్యప్ప స్వామివారికి 1 లక్ష నాణేలతో స్వామివారి అభిషేకం నిర్వహించారు. ముందుగా 55 మంది దంపతులతో ప్రత్యేక పూజలు నిర్వహించి మేళ తాళాల మధ్య ఆలయ ప్రదక్షిణలు చేశారు, అనంతరం భక్తులు తమ స్వాహస్తాలతో లక్ష రూపాయల నాణేలతో స్వామివారికి అభిషేకం చేస్తూ భక్తి పరవశంలో మునిగిపోయారు. ఈ వేడుకను చూసేందుకు భక్తులు వేలాది సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి అన్న సమారాధనలో పాల్గొన్నారు. అదేవిధంగా గుడి చైర్మన్ బడే బావన్నారాయన నిర్వాహకులు అయ్యప్ప స్వామి భక్తులకు ప్రతిరోజు క్రమం తప్పకుండా సద్ది ఏర్పాట్లు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వంలోనే అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతుంది.

## ఐడిసి డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శినిని కలిసిన వినగడప రైతులు



**జి కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం నియోజకవర్గం జి.కొండూరు గ్రామంలోని రాష్ట్ర ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శినిని తిరువూరు నియోజకవర్గం వినగడప గ్రామ రైతులు మర్యాదపూర్వకంగా కలిశారు, వినగడప, అనుముల్ లంక పంప్ హౌస్ పనిచేయక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పైప్ లయన్ రిపేర్, మోటార్ రిపేర్ చెయ్యించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుడు బొల్లా రాజేష్ వెల్లడి



పెడన, మేజర్ న్యూస్ : అన్ని సామాజిక వర్గాలకు కూటమి ప్రభుత్వ హయాంలోనే ఉన్నత పదవులతో న్యాయం జరుగుతుందని గూడూరు మండల టీడీపీ నాయకులు బొల్ల రాజేష్ తెలిపారు. ఈ మేరకు ఇటీవల గూడూరు మండల టీడీపీ అధ్యక్షుడిగా ఎన్నికైన గోపి నాగబాబును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ నియోజకవర్గ రాజకీయ చరిత్రలో ఎస్సీ సామాజికవర్గానికి చెందిన ఓ సాధారణ పార్టీ కార్యకర్తకు కీలక బాధ్యత అప్పగించడం విశేషమని అన్నారు. సామాజిక సమతా, సమగ్ర ప్రాతినిధ్యానికి పెద్దపీట వేస్తూ తెలుగుదేశం పార్టీ ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. దీర్ఘకాలంగా పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న గోపి నాగబాబు కి ఈ అవకాశం దక్కడం పార్టీ కేడర్‌లో ఉత్సాహాన్ని నింపిందని, మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

## గుడ్లవల్లేరులో పుష్ కార్డులు, డస్ట్‌బిన్‌ల పంపిణీ




గుడ్లవల్లేరు డిసెంబర్ 27 మేజర్ న్యూస్ : స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుండి గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయానికి డస్ట్‌బిన్‌లు, పుష్ కార్డులు దిగుమతయ్యాయి. శనివారం వాటిని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ చేతుల మీదుగా మండలంలోని అంగలూరు, చంద్రాల, డోకిపర్రు, గుడ్లవల్లేరు, కౌతవరం, శేరీ కల్వపూడి, వడ్లమన్నాడు, వెణుతురుమిల్లి, విన్నకోట, కూచికాయలపూడికి ఒక్కో పంచాయతీకి ఒక పుష్ కార్ట్, నాలుగు డస్ట్ బిన్లు చొప్పున పంపిణీ చేశారు. సీనియర్ అసిస్టెంట్ పోలవరపు బలరాం, డెప్యూటీ ఎంపీడీఓ వి.ఎలీషారావు, గ్రామ కార్యదర్శులు ఏజేఎల్ నరసింహారావు, పామర్తి దుర్గా నాగమల్లేశ్వరరావు, రఘు, రాజేంద్ర, భాగ్యరాజు, బలగం వెంకట రమణ, శ్యామ్ సుందర్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న దర్శనానికి బారులు తీరిన భక్తులు



గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ డిసెంబర్ 27: డోకిపర్రు భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు శనివారం భక్తుల సందడి అధికమైంది. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తిప్రపత్తులతో తీర్చుకున్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థిక సాయంతో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. వేలాది మంది భక్తులు అన్నప్రసాదాల్ని స్వీకరించారన్నారు. తొలుత స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారి దర్శనానికి అధికసంఖ్యలో భక్తులు బారులు తీరారు. స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.



# ప్రాణ రక్షణకు హెల్మెట్ను తప్పనిసరిగా ధరించాలి




## డీఎస్పీ విద్యశ్రీ చల్లపల్లి సీఐ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం

చల్లపల్లి, మేజర్ న్యూస్ : ద్విచక్ర వాహనదారులు ప్రాణరక్షణ కోసం తప్పనిసరిగా హెల్మెట్ను ధరించాలని అవనిగడ్డ డీఎస్పీ తాళ్లూరి విద్యశ్రీ అన్నారు. చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు ఆధ్వర్యం లో హెల్మెట్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించేలా కాసానగర్ వద్ద శనివారం వినూత్న కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న వారిని ఆపి వారికి జరిమానాలు విధించకుండా వారిచేత హెల్మెట్ కొనుగోలు చేయించి హెల్మెట్ ధరింపచేశారు.

తప్పనిసరిగా హెల్మెట్తో ప్రయాణించేలా వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో మరణాలను నియంత్రించేందుకు పోలీసుశాఖ ఈ తరహా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చె ప్పారు. జరిమానాలు విధించటం తమ ఉద్దేశ్యం కాదని, ప్రజల రక్షణ తమ బాధ్యత అన్నారు. హెల్మెట్ వాడకాన్ని పెంచేందుకు నూతన విధానాన్ని ప్రారంభించామన్నారు. జరిమానాలు విధించకుండా హెల్మెట్ కొనుగోలు చేయించి హెల్మెట్తో ప్రయాణం చేయించటం ద్వారా వారికి రక్షణ కల్పించినట్లవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రీసర్వే ప్రాజెక్టులో భాగముగా గ్రామాలలో అవగాహన, సదస్సులు - గ్రామసభలు




నాగాయలంక డిసెంబర్ 27 మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రీ సర్వే ప్రాజెక్టులో భాగముగా జనవరి నెల రెండవ తేదీ నుండి 2026వ,సంవత్సరము లో మొదలు కాబోవు రీసర్వే కొరకు రైతులకు అవగాహన,కల్పించుటకు గాను నాగాయలంక మండలం ఏటి మొగ గ్రామంలో శుక్రవారము ఏటిమెగ గ్రామ సచివాలయం వద్ద నాగాయలంక మండల తాసిల్దార్ సిహెచ్. వీరాంజనేయ ప్రసాద్ మండల రీ సర్వే,ఉప తాసిల్దార్ సిహెచ్. శ్రీనివాసరావు మండల సర్వేయర్ డి.సుధీర్ గుల్లలమోత గ్రామ సర్పంచ్ మేడా.భుజ్జాలరావు అధ్యక్షతన ఏటి మొగ గ్రామ రెవెన్యూ పరిధిలోని భూములకు గాను అవగాహన ర్యాలీ, గ్రామ సభ కార్యక్రమంనిర్వహించడం జరిగినది. గ్రామ సభలో తహసిల్దార్ మాట్లాడుతూ రైతులు అందరూ కూడా రిసర్వేలు పాల్గొని గ్రామ రెవెన్యూ అధికారికి, గ్రామ సర్వేయర్‌కి దస్తావేజులు, ఆధార్ కార్డు జిరాక్స్ అందజేయాలని తెలియజేసియున్నారు.

## రీసర్వే ప్రాజెక్టులో భాగంగా అవగాహన ర్యాలీ సదస్సులు



నాగాయలంక డిసెంబర్ 27 మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టులో భాగముగా ది 2/01/2026వ, నాటి నుండి మొదలు కాబోవు రీ సర్వే కొరకు రైతులకు అవగాహన కల్పించుటకు గాను నాగాయలంక మండలం నంగేగడ్డ గ్రామంలో 27వ తేదీ శనివారం మధ్యాహ్నం ఒంటిగంట నుండి మూడు గంటల వరకు రీ సర్వే సంబంధించి ర్యాలీ, మధ్యాహ్నం సమయం వరకు గ్రామసభ నాగాయలంక మండలం నంగేగడ్డ గ్రామంలో నంగేగడ్డ సచివాలయం వద్ద సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ తాసిల్దార్ నాగాయలంక వారు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ఉప తాసిల్దార్ సిహెచ్ శ్రీనివాసరావు మండల రీ సర్వే అధికారి, నాగాయలంక మండల సర్వేయర్ నంగేగడ్డ గ్రామ సర్పంచ్ తోటలంకమ్మ, ఒక్కపట్ల వారిపాలెం గ్రామ సర్పంచ్ అంబటి శ్యాంప్రసాద్ అధ్యక్షతన నంగేగడ్డ గ్రామ రెవెన్యూ పరిధిలోని భూములకు గాను ర్యాలీ, గ్రామసభ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. గ్రామసభలో తాసిల్దార్ మాట్లాడుతూ రైతులందరూ కూడా రీసర్వే లో పాల్గొని గ్రామ రెవెన్యూ అధికారికి, గ్రామ సర్వేయర్‌కి దస్తావేజులు, ఆధార్ కార్డు జిరాక్స్ అందజేయాలని తెలియజేశారు.



## రబీ పంటలకు యూరియా అందుబాటులో ఉంది

చల్లపల్లి మేజర్ న్యూస్ : రబీ పంటలకు యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయ శాఖ అధికారి కె.మురళీకృష్ణ తెలిపారు. శనివారం చల్లపల్లి మండలం పురిటిగడ్డ, మేకావారిపాలెంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు, చల్లపల్లి, పరిసర గ్రామాల్లోని ప్రైవేట్ దుకాణాల్లో యూరియా స్టాక్ పరిశీలించారు. రబీ సీజనుకు మొక్కజొన్న, ఉద్యానవన పంటలకు యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. సొసైటీలు, దుకాణాల్లో తప్పనిసరిగా యూరియా స్టాక్ వివరాల బోర్డు నిర్వహించాలని ఆదేశించారు. మొక్కజొన్న, ఉద్యానవన పంటలకు రైతులు తప్పనిసరిగా ఈ-క్రాప్ చేయించుకోవాలని ఏఓ సూచించారు. సొసైటీ సీఈఓలు కోరుకొండ శ్రీనివాసరావు, కంఠంనేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



నాగాయలంక మేజర్ న్యూస్ : పేద బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి సందర్భంగా నాగాయలంక ప్రధాన సెంటర్‌లో ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు యువనాయకులు సింహాద్రి వికాస్ భోగాది శేషగిరి, మద్ది చిన్నారి తదితరులు ఘన నివాళులర్పించారు. పేదవాడి గుండెచప్పుడు ప్రజా నాయకుడు బెజవాడ పులిబిడ్డ పేద ప్రజల ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల కోసం అలుపెరగని ప్రజా పోరాటంలో అసువులు బాసిన మహోన్నత యోధుడు పేద ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి వారి గొంతు కొకకగా నిలిచిన గొప్ప నాయకుడు స్వర్గీయ వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి సందర్భంగా నాగాయలంక ప్రధాన సెంటర్‌లో ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనముగా నివాళులు అర్పించిన అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింహాద్రి రమేష్ బాబు వారితనయుడు యువ నాయకులు సింహాద్రి వికాస్ ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు ఎంపీపీలు ఎంపీటీసీలు సర్పంచులు వార్డు మెంబర్లు వివిధ హోదాలలోని ప్రజాపతినిధులు, వివిధ హోదాలలో పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు వి ఎమ్ రంగా అభిమానులు స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసి రంగా ఆశయాలను కొనియాడినారు.

# నాడు రాజకీయ తరగతులు... నేడు విద్యా బుద్ధులు...






## గండిపేట గుర్తులు... అలనాటి స్మృతులు

## విలువలతో కూడిన విద్యను అభ్యసించండి

## కార్యకర్తల పిల్లలకు చదవు చెప్పేందుకు విద్యా సంస్థలు స్థాపించాం

## దేశం మెచ్చే విద్యా సంస్థగా ఎన్టీఆర్ విద్యా సంస్థలు వెలుగొందాలి

## ఎన్టీఆర్ పట్టుదలే నారా భువనేశ్వరికి వచ్చింది

## ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు

**విజయవాడ, మేజర్ న్యూస్ :** గండిపేట ప్రాంగణానికి రాగానే పాత స్మృతులు... అలనాటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. హైదరాబాద్ లోని గండిపేటలో శనివారం ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పాల్గొన్నారు. కాలినడకన తిరుగుతూ ఎన్టీఆర్ స్కూల్ ప్రాంగణాన్ని సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ఎన్టీఆర్ ఎడ్యుకేషనల్ సంస్థకు చెందిన విద్యార్థులు గాడ్ ఆఫ్ ఆనర్ సమర్పించారు. అక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను సీఎం చంద్రబాబు దంపతులు ఆసక్తిగా తిలకించారు. జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."గండిపేటకు వస్తే పాత విషయాలు గుర్తుకు వస్తాయి. గండిపేట తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంగా ఉండేది. ఒకప్పుడు రాజకీయ నాయకులకు శిక్షణ ఇచ్చే కేంద్రంగా గండిపేట ఉండేది.. ఇప్పుడు విద్యార్థులకు శిక్షణ ఇస్తోంది. గండిపేటలో భావితరాల కోసం నాయకత్వాన్ని తయారు చేశాం. ఇప్పుడు విద్యార్థులు చదువుకుంటున్న తరగతుల్లోనే నాడు నాయకత్వ శిక్షణ శిబిరాలు నిర్వహించాం. ఫ్యాక్షన్ గొడవలు, రోడ్డు ప్రమాదాల్లో చనిపోయినవారి కుటుంబాల్లోని పిల్లలకు పెద్ద దిక్కుగా ఉండేలా ఎన్టీఆర్ విద్యా సంస్థలు ప్రారంభించాం. చిన్న మొక్కగా ప్రారంభించిన విద్యా సంస్థలను పెద్ద వృక్షంగా మార్చారు. ఎన్టీఆర్ ట్రస్టు, విద్యా సంస్థలను నారా భువనేశ్వరి సమర్థవంతంగా నడిపిస్తున్నారు. ఎన్టీఆర్ విద్యా సంస్థల్లో చదువుకున్న వారు గ్రూప్-1 పరీక్షల్లో నలుగురు పాస్ అయ్యారు, ముగ్గురు జూనియర్ సివిల్ జడ్జీలుగా ఎంపికయ్యారు. ఎన్టీఆర్ విద్యా సంస్థల్లో విద్యనభ్యసించిన వారికి దేశంలోని వివిధ ప్రముఖ విద్యా సంస్థల్లో 29 మందికి సీట్లు వచ్చాయి. 131 మంది విద్యార్థులతో విద్యా సంస్థను ప్రారంభించాం... ఇప్పుడు 1641 మంది చదువుతున్నారు. సంస్థ ఈ స్థాయికి ఎదగడానికి నారా భువనేశ్వరినే కారణం."అని ముఖ్యమంత్రి అన్నారు.

### చదువు ముఖ్యం... విలువలు మరింత ముఖ్యం

"హాజ 11 బ్యాచులు, జదీూజు 8 బ్యాచులు, ఇంటర్ 9 బ్యాచులు, డిగ్రీ 7 బ్యాచులు ఎన్టీఆర్ విద్యా సంస్థల నుంచి బయటకు వచ్చాయి. నల్సార్, ఎన్.ఎల్.యూ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో సీట్లు సాధించారు. సమాజంలో సమానత్వం కోసం పరితపించే వ్యక్తి ఎన్టీఆర్. ట్రస్ట్ పెట్టి పిల్లలకు చదువు చెప్పించే ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశమే. మన సంస్కృతి-సంప్రదాయాలను మరిచిపోవద్దు. ఆధునాతన విధానాల్ని అందిపుచ్చుకోవాలి... విలువలను కాపాడుకోవాలి. విద్యార్థులందరూ లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. ఆ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి... టెక్నలాజీని అందిపుచ్చుకోవాలి. ఆన్ లైన్, ఆఫ్ లైన్ కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. ఎడిషనల్ కోర్సులు చేయండి. నిరంతరం నేర్చుకునే అంశంపై ఫోకస్ పెట్టండి. విద్యతో పేదరికాన్ని జయించవచ్చు... అప్పుడు సంపద తనంతట వస్తుంది. ప్రాణత్యాగాలు చేసిన కార్యకర్తల కుటుంబాల పిల్లలకు ఈ విద్యా సంస్థల ద్వారా విద్యను అందిస్తున్నాం. దేశం మెచ్చే విధంగా విద్యా సంస్థలను రన్ చేయాలి. విద్యార్థులు చక్కగా చదువుకుని సమాజంలో గుర్తింపు దక్కించుకోవాలి... ఎన్టీఆర్ విద్యా సంస్థలకు విద్యార్థులే బ్రాండ్ అంబాసిడర్లు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఇప్పటి వరకు 10 లక్షల మందికి రక్తదానం చేశారు. 273 మంది తలసేమియా బాధిత చిన్నారులకు ఉచితంగా రక్త మార్పిడి చేశారు. సంజీవని క్లినిక్ ల ద్వారా 22 లక్షల మందికి ఆరోగ్య సేవలు అందించారు. ప్రకృతి విపత్తుల్లో బాధితులను ట్రస్ట్ ద్వారా ఆదుకుంటున్నారు. ట్రస్ట్ ద్వారా రక్షిత తాగునీటిని అందిస్తున్నారు."అని సీఎం అన్నారు.

### నేను టెక్నాలజీ గురించి చెబుతోంటే... భువనేశ్వరి టెక్నాలజీని వాడుతున్నారు

"నన్ను చాలా మంది ఐఏఎస్ చేయమన్నారు. కానీ రాజకీయాల్లోకి రావాలని డిసైడ్ అయ్యాను. యూనివర్శిటీ నుంచే ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచాను. రెండేళ్లల్లో మంత్రిని అయ్యాను. ఆ తర్వాత సీఎం.. ఇప్పుడు నాలుగో సారి సీఎంగా విధులు నిర్వహిస్తున్నాను. నేను రాజకీయాల్లో బిజీగా అయ్యాక... హెరిటేజ్ బాధ్యతలు చూడమని నారా భువనేశ్వరిని కోరాను. అయిష్టంగా హెరిటెజ్ బాధ్యతలు తీసుకున్న నారా భువనేశ్వరి ఆ సంస్థను అద్భుతంగా అభివృద్ధి చేశారు. పట్టుదలతో హెరిటేజ్ సంస్థను నడిపించారు. నేను ఇంకా పేపర్ చూసి స్పీచ్ ఇస్తున్నాను... భువనేశ్వరి ట్యాబ్ చూసి స్పీచ్ ఇస్తున్నారు. నేను టెక్నాలజీ గురించి మాట్లాడుతున్నాను... భువనేశ్వరి టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ఎన్టీఆర్ మాదిరిగా భువనేశ్వరికి పట్టుదల ఉంది... మొండితనమూ ఉంది. భువనేశ్వరి ఏదైనా చేయాలని సంకల్పం తీసుకుంటే పట్టుదలతో చేస్తారు. భార్యగా, తల్లిగా, గృహిణిగా, ట్రస్టీగా, హెరిటెజ్ ఎండీగా భువనేశ్వరి చాలా విజయాలు సాధించారు. నేను సీఎంగా, పార్టీ అధ్యక్షునిగా పని చేస్తున్నాను... కానీ భువనేశ్వరి చాలా పాత్రలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. భువనేశ్వరి చేస్తున్న కృషికి లండన్ లో ఇన్సిటిట్యూట్ ఆఫ్ డైరెక్టర్ సంస్థ రెండు అవార్డులు ఇచ్చింది. వ్యక్తిగత అవార్డుతోపాటు... హెరిటెజ్ సంస్థను అద్భుతంగా నడిపిస్తున్నందుకు గోల్డెన్ పీకాక్ అవార్డు ఇచ్చారు."అని ముఖ్యమంత్రి చెప్పారు.

### ఎన్టీఆర్ స్ఫూర్తితో సేవలందిస్తున్నాం : భువనేశ్వరి



ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవంలో పాల్గొన్న ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి మాట్లాడుతూ ... "విద్యార్థుల ఆశలకు అనుగుణంగా వారి భవిష్యత్తును రూపుదిద్దుతున్నాం. మానవ సేవే మాధవ సేవ అని ఎన్టీఆర్ నమ్మారు.. దానికి అనుగుణంగానే ఎన్టీఆర్ ట్రస్ట్ పని చేస్తోంది. ఎన్టీఆర్ ట్రస్ట్ నుంచి హెల్త్ కేర్ సర్వీసులు, తలసేమియా సెంటర్, ఎన్టీఆర్ సంజీవని క్లినిక్కులు పని చేస్తున్నాయి. పేద, అనాథ పిల్లలకు ఉచిత విద్య అందిస్తున్నాం. సివిల్ సర్వీసెస్ అకాడెమీ ద్వారా యూపీఎస్సీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారికి శిక్షణ ఇప్పిస్తున్నాం. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు... ప్రకృతి వైపరీత్యాల వల్ల కష్టాల్లో ఉన్నప్పుడు వారిని అన్ని విధాలా ఆదుకుంటున్నాం. స్త్రీశక్తి ద్వారా పేద మహిళలకు ఉపాధి కల్పిస్తున్నాం. ఎన్టీఆర్ సుజల ద్వారా రక్షిత తాగునీటిని సరఫరా చేస్తున్నాం. పేదల జీవితాల్ని బాగుపరిచేలా, విద్యార్థులకు అండగా నిలిచేలా, కుటుంబాలను ఆదుకునేలా ఎన్టీఆర్ ట్రస్ట్ పని చేస్తోంది... ఇదే ఎన్టీఆర్ కు మేం ఇచ్చే నివాళి. ఎన్టీఆర్ విద్యా సంస్థల ద్వారా చదువుకున్న వారు వివిధ ప్రాధాన్యత రంగాల్లో రాణిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే టీచర్లు ఎన్టీఆర్ విద్యా సంస్థల్లో ఉన్నారు. బాహ్య ప్రపంచంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొవాల్సి ఉంటుంది... దానికి ఇక్కడి నుంచే సంసిద్ధమవ్వండి. కోట్లాది మంది హృదయాలను ఎన్టీఆర్ గెలుచుకున్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో.. ఆయన చూపిన దారిలో ఎన్టీఆర్ విద్యా సంస్థలను, ఎన్టీఆర్ ట్రస్టును నడుపుతున్నాం."అని భువనేశ్వరి అన్నారు.

### స్ఫూర్తినిచ్చారు... కెరీర్ తీర్చిదిద్దారు...

ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవంలో ఆ సంస్థలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పలువురు ప్రసంగించారు. తనకు విద్యాబుద్ధులు నేర్పించి... చక్కటి భవిష్యత్తు కల్పించిన సీఎం చంద్రబాబు దంపతులకు పూర్వ విద్యార్థి హరికృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం తాను సినాప్సిస్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నట్టు హరికృష్ణ వెల్లడించారు. అలాగే ఎన్టీఆర్ విద్యా సంస్థలే తన కెరీర్ ను తీర్చిదిద్దాయని మరో పూర్వ విద్యార్థిని ఉమ శ్రీ చెప్పారు. ఎయిర్ హోస్టెస్ అయిన తాను ఎంటర్ ప్రెన్యూయర్ గా కొనసాగుతున్నట్టు ఉమ శ్రీ వెల్లడించారు. ఎన్టీఆర్ విద్యా సంస్థల ఎన్యూవల్ రిపోర్టులను స్కూల్, కాలేజీ ప్రిన్సిపాల్స్ జోజి రెడ్డి, రామరావు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్, హెరిటెజ్ ఫుడ్స్ సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.


# 30న పెడన శ్రీ విజయానంద డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా..

## నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ శ్రీ డి.కె.బాలాజి

**పెడన, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ది.30.12.2025 మంగళవారం ఉదయం 09:00 గంటలకు పెడన లోని శ్రీ విజయానంద డిగ్రీ కళాశాలలో "జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీ డి.కె.బాలాజీ తెలియజేసారు. ఈ జాబ్ మేళాలో, హెటురో ల్యాబ్స్, టాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎంఆర్ఎఫ్ టైర్స్ లిమిటెడ్, ముక్కు ఫైనాన్సియల్ కన్సల్టింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, గోల్డ్ ప్రిన్స్ జ్యూవెల్ ఇండస్ట్రీ ఇండియా లిమిటెడ్, వరుణ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, మోహన్ స్పింటెక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎల్విన్ ఎనర్జి ప్రైవేట్ లిమిటెడ్, పేటిఎమ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ్ లిమిటెడ్, సుధీర్ టింబర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఐతీ. పి.నరేష్ కుమార్ తెలిపారు. ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులని, ఎంపిక అయిన వారికి మంచి వేతనము, ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, డిసెంబర్ 30న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి, తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user`registration లింక్ నందు తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావడంతోపాటు, సదరు జాబ్ మేళాకు రెజ్యూమ్ లతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు ఆధార్, ఆధార్ కు లింక్ అయిన ఫోన్ నంబర్, పాన్, సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 88977 72488, 99664 89796 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# వైభవంగా మహా పడిపూజ మహోత్సవం



**కోడూరు, మేజర్ న్యూస్ :**కోడూరులోని శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవాలయములో శనివారం రాత్రి 21వ మహా పడిపూజ మహోత్సవము సందర్భంగా శరణు ఘోష మారుమ్రోగింది. ఆలయ ప్రధానార్చకులు కొమ్మూరు శ్రీను గురుస్వామిచే మహా పడిపూజ మహోత్సవము, శ్రీ బాలాజి స్వామి వారి భక్త బృందంచే భజనా కార్యక్రమములు, అయ్యప్ప స్వరార్చన నిర్వహించారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, నియోజకవర్గ ప్రముఖులు శీలం అశ్విన్ కుమార్ అతిథులుగా విచ్చేసి అయ్యప్ప స్వామికి పూజలు చేశారు. వారిని ఈ సందర్భంగా బూరగడ్డ హరినాథబాబు, బడే భావన్నారాయణ, కమిటీ పెద్దలు ఘనంగా సత్కరించారు.

# 3వ తేదీ జిల్లా శాఖ నామినేషన్లకు భారీగా తరలిరండి

## ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు డి ఎస్ ఎన్ రెడ్డి



**విజయవాడ, డిసెంబర్ 27, మేజర్ న్యూస్ :** ఏపీ ఎన్జీజివోస్ అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా శాఖకు జరగనున్న ఎన్నికలకు సంబంధించి జనవరి 3 తేదీన నామినేషన్ల కార్యక్రమానికి జిల్లా వ్యాప్తం గా ఉద్యోగులు భారీగా తరలి వచ్చేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా అధ్యక్షులు డి.సత్యనారాయణరెడ్డి కోరారు. ఎపి ఎన్జీజీఓ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సమావేశం శనివారం గాంధీనగర్ ఎన్జీఓ హోమ్ లో డి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో డి ఎస్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా శాఖకు ఎన్నికల నోటిఫికేషన్ ను విడుదల చేసిన నేపథ్యం లో జనవరి 3 వ తేదీన నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ ప్యానల్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ప్యానల్ అభ్యర్థులు 3 వ తేదీ ఉదయం 11.00 గంటలకు విజయవాడ పాత



బస్ స్టాండ్ నుండి ఉద్యోగులతో భారీ ర్యాలీగా బయలుదేరి గాంధీనగర్ ఎన్జీ ఓ హోమ్‌లో ఎన్నికల అధికారికి నామినేషన్లు దాఖలు చేస్తారని తెలిపారు. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఎన్టీఆర్ జిల్లా ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ విజయవంతం చేసేలా భారీ స్థాయిలో ఉద్యోగులను భాగస్వామ్యులను చేసేలా జిల్లా లోని తాలుకా యూనిట్లు సిటీ యూనిట్ కార్యవర్గ సభ్యుల కృషి చేయాలని కోరారు.నామినేషన్ల కార్యక్రమానికి రాష్ట్ర సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.విద్యాసాగర్ డి వి రమణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జే ఏ సి నాయకులు సంఘ మాజీ నాయకులు వివిధ శాఖల ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పి.రమేష్ వివి ప్రసాద్ బి.సతీష్ కుమార్ బి.వి.రమణ ఎం.రాజు బాబు జి. రామకృష్ణ వి.నాగార్జున డి.విశ్వనాథ్ సి హెచ్ దిలీప్ కుమార్ కె.శివలీల శ్రీనివాసరావు నగరశాఖ అధ్యక్ష కార్యదర్శిలు సి వి ఆర్ ప్రసాద్ ఎస్ కె నజీరుద్దీన్ జిల్లా లోని జగ్గయ్యపేట నందిగామ కంచికచర్ల మైలవరం విస్సన్నపేట తిరువూరు తాలూకా యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# నాణ్యమైన సేవలతోనే ప్రజల మన్ననలు





## సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు

**విజయవాడ సెంట్రల్, డిసెంబర్ 27, మేజర్ న్యూస్ :** రాష్ట్ర విభజన తర్వాత విజయవాడ నగరం విస్తృతస్థాయిలో విస్తరిస్తున్న నేపథ్యంలో నగరానికి వస్తున్న అతిథుల సౌలభ్యం కోసం సామాజిక సేవా దృక్పథంతో దారా కరుణశ్రీ "దారాస్" విడిదిల్లును ఏర్పాటుచేయడం అభినందనీయని సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరావు అన్నారు. అయోధ్య నగర్, లోటస్ ల్యాండ్ మార్క్ ప్రాగణంలో శనివారం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వివిధ వేడుకల నిర్వహణ కోసం ప్రారంభమైన ఈ విడిదిల్లు జనాదరణ పొందాలని ఆయన ఆకాంక్షించారు. సామాజిక సేవతో పాటు ప్రజలకు న్యాయం సేవ అందించేందుకు ధారాస్ లా సెంటర్ నెలకొల్పడాన్ని ఆయన అభినందించారు. దారాస్ లా సెంటర్ ను కుటుంబ న్యాయ స్థానం జడ్జి మాధవరావు, చార్టర్డ్ ఎకౌంటెంట్ సుబ్బారాయుడుతో కలసి ప్రారంభించారు. కరుణశ్రీ అందిస్తున్న సామాజిక సేవలను ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరావు ప్రశంసించారు. లయన్స్, వాసవి క్లబ్బుల ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతూనే అమృత హస్తం ద్వారా లక్షలాది మంది నిరుపేదల కడుపు నింపుతున్నారన్నారు. నేత్రదానం చేయించడంలో ఆమె చూపిస్తున్న చొరవ అభినందనీయమన్నారు. కార్యక్రమంలోఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వైస్ చైర్మన్ గుడివాడ కృష్ణకిషోర్, లయన్స్, వాసవి క్లబ్బుల సభ్యులు, సన్నిహితులు పాల్గొన్నారు.

# మహిళామణులకు వైశ్యలైమ్ లైట్ అవార్డ్స్ అందజేయడం ప్రశంసనీయం





## శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్య

**విజయవాడ మేజర్ న్యూస్ :** సమాజ సేవకు మారుపేరు ఆర్య వైశ్యులు అని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్య అన్నారు. సేవా రంగంలో రాణిస్తున్న మహిళా మణులకు వైశ్య లైమ్ లైట్ అవార్డ్స్ అందజేయడం ప్రశంసనీయమని కొనియాడారు. పటమట డొంకరొడ్డు లోని ఒక కళ్యాణ మండపంలో వైశ్య లైమ్ లైట్ అవార్డ్స్ ప్రోగ్రామ్ చైర్మన్ ఇమ్మడి శివ ఆధ్వర్యంలో వైశ్య లైమ్ లైట్ అవార్డ్స్ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరామ్ తాతయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి 15 మంది మహిళామణులకు అవార్డ్స్ అందజేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు శ్రీరామ్ తాతయ్య మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా ఇమ్మడి శివ వైశ్య లైమ్ లైట్ అవార్డ్స్ ఇస్తూ మహిళా మణులను ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. వైశ్యులు సమాజ సేవకు మరింతగా తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇమ్మడి శివ మాట్లాడుతూ విజయవాడ నగరంలో మొట్టమొదటి సారిగా వైశ్యా లైమ్ లైట్ అవార్డ్స్ అందజేశామని అన్నారు. వివిధ రంగాలలో, వివిధ రాష్ట్రాలలో సేవలు అందిస్తున్న మహిళలలో 15 మందిని ఎంపిక చేసి అవార్డ్స్ అందజేశామని అన్నారు. అనంతరం ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ మాట్లాడుతూ త్వరలో ఆర్య వైశ్య కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆర్య వైశ్య మహిళా అవార్డ్స్ అందజేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంప్రదాయ ఫ్యాషన్ షో ఆహుతులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వైశ్య లైమ్ లైట్ అవార్డ్స్ ప్రోగ్రామ్ కమిటీ ప్రతినిధులు శ్రీకర్ ఆలపాటి, రాజేష్, సంపత్, బిజెపి నాయకులు విత్తా వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## 29న ఘనంగా ఉర్దూ అకాడమీ స్వర్ణోత్సవాలు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ 50 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా నూతన ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జనాబ్ ముహమ్మద్ ఫారూక్ షిబ్లీ అధ్యక్షతన మైనారిటీ వెల్ఫేర్ శాఖ నిర్వహిస్తున్న స్వర్ణోత్సవ వేడుకల శుభసందర్భాన్ని పురస్కరించుకుని 'సురూర్-ఎ-ఉర్దూ మహోత్సవ్' అత్యంత వైభవంగా 29-12-2025 (సోమవారం) తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్నారు. ఈ సాంస్కృతిక వేడుకకు ముఖ్య అతిథులుగా న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖామాత్యులు జనాబ్ ఎన్.ఎం.డి. ఫరూక్, ప్రభుత్వ సలహాదారులు జనాబ్ ముహమ్మద్ అహ్మద్ షరీఫ్ విచ్చేయనున్నారు. విశిష్ట అతిథిగా మైనారిటీ సంక్షేమ శాఖ ప్రభుత్వ కార్యదర్శి సీహెచ్ శ్రీధర్ పాల్గొంటారు. గౌరవ అతిథులుగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని), శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వర రావు (విజయవాడ సెంట్రల్), సుజనా చౌదరి (విజయవాడ పశ్చిమ), గద్దె రామ్మోహన్ రావు (విజయవాడ తూర్పు), బోడే ప్రసాద్ (పెనమలూరు) పాల్గొననున్నారు. ఉర్దూ భాషా సౌరభాన్ని, సంస్కృతిని చాటిచెప్పే ఈ మహోత్సవానికి ఉర్దూ భాషాభిమానులు, శ్రేయోభిలాషులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ షేక్ ముహమ్మద్ గౌస్ పీర్ విజ్ఞప్తి చేశారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్యపరమైన సమస్యలు ఎదురవుతాయని గుడివాడ మండల న్యాయ సేవాధికారి కమిటీ చైర్మన్,11వ అదనపు జడ్జి జి. సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. పెదపారుపూడి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ నిర్మూలన అంశంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా కూడా నేరమని ఎవరూ బాల్యవాహాలు చేయవద్దని సూచించారు. బాల్యవివాహాలు జరుగుతున్న సమాచారాన్ని ఇరుగుపొరుగువారు వెంటనే సమీప అధికారులకు అందించాలని ఆయన కోరారు. అందించిన వారి వివరాలను అధికారులు గోప్యంగా ఉంచుతారని తెలిపారు. మండలంలోని అంగన్‌వాడి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనగా వీరికి అవసరమైన న్యాయ సలహాలను ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.శ్రీను నాయక్, ఎస్సై, మండల సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరితో ప్రతిజ్ఞ చేయించారు.

## టీడీపీ పశ్చిమ నియోజకవర్గ మైనార్టీ సెల్ కమిటీ ప్రకటన





**విజయవాడ మేజర్ న్యూస్ :** ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సూచనలతో టీడీపీ పశ్చిమ నియోజకవర్గ మైనార్టీ సెల్ కమిటీని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ శనివారం ప్రకటించింది. పశ్చిమ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా తమీమ్ అన్సార్, ప్రధాన కార్యదర్శిగా షేక్ సుభానీ లను నియమించటం జరిగింది. వీరిద్దరితో పాటు మరో 16 మందితో టీడీపీ పశ్చిమ నియోజకవర్గ మైనార్టీ సెల్ కమిటీ ను ప్రకటించటం జరిగింది.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999